# 10 లక్షల కోట్లు ఉఫ్



## స్టాక్ మార్కెట్‌కు మిడిల్‌ఈస్ట్ దెబ్బ
## సెన్సెక్స్ 1,769, నిఫ్టీ 547 పాయింట్లు లాస్

ముంబై, అక్టోబర్ 3: దేశీయ స్టాక్ మార్కెట్లకు మిడిల్‌ఈస్ట్ దెబ్బ గట్టిగా తగిలింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల దాడి మదుపరులను భయాందోళనలకు గురిచేసింది. అసలే సూచీలు ఆల్‌టైమ్ హైకి చేరిన దగ్గర్నుంచి లాభాల స్వీకరణ దిశగా అడుగులు వేస్తున్న ఇన్వెస్టర్లను ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ మేఘాలు మరింతగా ప్రభావితం చేశాయి. ఈ క్రమంలోనే గురువారం పెద్ద ఎత్తున పెట్టుబడుల ఉపసంహరణలకు దిగారు. దీంతో ఈక్విటీలకు వరుసగా నాల్గో రోజూ నష్టాలు తప్పలేదు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,769.19 పాయింట్లు లేదా 2.10 శాతం కోల్పోయింది. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ తప్ప మిగతావన్నీ నష్టాలనే మూటగట్టుకోవాల్సి వచ్చింది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా దారుణంగా తగ్గింది. 546.80 పాయింట్లు లేదా 2.12 శాతం కూలింది. చివరకు 25,250.10 వద్ద స్థిరపడింది.

### ఆరంభం నుంచీ..

మంగళవారం రాత్రి ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల దాడి జరిగిన నేపథ్యంలో ఊహించినట్టుగానే గురువారం ఉదయం ఆరంభం నుంచే సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. బుధవారం గాంధీ జయంతి కారణంగా దిగజారి మూడు వారాల కనిష్ఠాన్ని తాకుతూ 82,497.10 వద్దకు పరిమితమైంది. గత నెల సెప్టెంబర్ 11 తర్వాత సూచీకి ఇదే అత్యల్ప స్థాయి. ఇక ఒకానొక దశలోనైతే 1,832.27 పాయింట్లు దేశీయ మార్కెట్లకు సెలవు. దీంతో ఆ ప్రభావం మరుసటి రోజు ట్రేడింగ్‌లో స్పష్టంగా కనిపించింది. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) తమ పెట్టుబడులను భారతీయ మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకుంటూనే ఉండటం, మిడిల్‌ఈస్ట్ ఉద్రిక్తతలతో పెరిగిన ముడి చమురు ధరలు, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో) సెగ్మెంట్‌పై మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ తెచ్చిన కఠిన నిబంధనలు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. ఇక సెన్సెక్స్‌లో ఎల్అండ్‌టీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్ షేర్లు భారీగా నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 2.27 శాతం, స్మాల్‌క్యాప్ 1.84 శాతం చొప్పున క్షీణించాయి. రంగాలవారీగా రియల్టీ (4.49 శాతం), క్యాపిటల్ గూడ్స్ (3.18 శాతం) అత్యధికంగా నష్టపోయాయి.

**సెన్సెక్స్ టాప్-10 నష్టాలు**

| | |
|---|---|
| 2024 జూన్ 4 | 4,389.73 |
| 2020 మార్చి 23 | 3,934.72 |
| 2020 మార్చి 12 | 2,919.26 |
| 2020 మార్చి 16 | 2,713.41 |
| 2022 ఫిబ్రవరి 24 | 2,702.15 |
| 2024 ఆగస్టు 5 | 2,222.55 |
| 2020 మే 4 | 2,002.27 |
| 2020 మార్చి 9 | 1,941.67 |
| 2021 ఫిబ్రవరి 26 | 1,939.32 |
| **2024 అక్టోబర్ 3** | **1,769.19** |

**పతనానికి ప్రధాన కారణాలు**

- మిడిల్‌ఈస్ట్‌లో ఉద్రిక్తకర పరిస్థితులు
- ఎఫ్అండ్‌వోపై సెబీ కఠిన నిబంధనలు
- మదుపరుల లాభాల స్వీకరణ వైఖరి
- తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు
- పెరిగిపోతున్న ముడి చమురు ధరలు
- అంతర్జాతీయ మార్కెట్ల నష్టాలు

### 14న హ్యుందాయ్ ఐపీవో!

*ఈ నెల 14న హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ రావచ్చని సమాచారం. దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా భారీ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు ఈ దక్షిణ కొరియా ఆటో దిగ్గజం సిద్ధమైన విషయం తెలిసిందే. ఏకంగా రూ.25,000 కోట్లతో వస్తున్నది మరి.*

### లక్షల కోట్ల సంపద ఆవిరి

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాల నడుమ మదుపరుల సంపద కూడా పెద్ద ఎత్తునే కరిగిపోయింది. ఈ ఒక్కరోజే దాదాపు రూ.10 లక్షల కోట్ల మేర హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.9,78,778.57 కోట్లు దిగజారి రూ.4,65,07,685.08 కోట్లకు పరిమితమైంది. మొత్తంగా గడిచిన నాలుగు రోజుల్లో సుమారు రూ.15 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైపోవడం గమనార్హం.

## వెలవెలబోతున్న రూపాయి

- డాలర్ ముందు నానాటికీ డీలా
- ఒక్కరోజే 14 పైసలు పతనం
- గత 5 రోజుల్లో 38 పైసలు క్షీణత



రూపాయి మారకం విలువ అంతకంతకూ పడిపోతున్నది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ ముందు ఏమాత్రం నిలదొక్కుకోలేక రోజుకింత చతికిలపడుతున్నది. గురువారం ఒక్కరోజే 14 పైసలు కోల్పోయిన దేశీయ కరెన్సీ.. గత 5 రోజుల్లో 38 పైసలు క్షీణించడం గమనార్హం. ప్రస్తుతం 83.96 వద్ద స్థిరపడగా, ఒకానొక దశలో 84 మార్కుకు దిగజారింది. కాగా, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో పెరుగుతున్న ముడి చమురు ధరలు ప్రభావితం చేస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు. స్టాక్ మార్కెట్ల భారీ పతనం, దూరమవుతున్న విదేశీ పెట్టుబడులు సైతం దెబ్బతీస్తున్నట్టు వారు పేర్కొంటున్నారు.

## బిగ్‘సి’లో దసరా ధమాకా



హైదరాబాద్, అక్టోబర్ 3: బిగ్‘సి’ ‘దసరా ధమాకా’ ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి మాట్లాడుతూ..ప్రస్తుత పండుగ సీజన్‌లో మొబైల్ కొనుగోలు చేసిన వారికి నాలుగు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నామన్నారు. ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10 వేల వరకు మొబైల్ ప్రొటెక్షన్ ఉచితంగా అందిస్తున్నట్లు, అలాగే రూ.10 వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్, రూ.5,999 వరకు విలువైన ఖచ్చితమైన బహుమతితోపాటు ఎలాంటి వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు చేసే అవకాశాన్ని కూడా కస్టమర్లకు అందిస్తున్నట్లు చెప్పారు. వీటితోపాటు ఒప్పో మొబైల్‌ను కొనుగోలు చేసిన వారు లక్కీ డ్రా ద్వారా రూ.10 లక్షలు నగదు గెలుచుకునే అవకాశం కూడా కల్పించింది.

### 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ: భట్టి

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్‌ఎనర్జీని ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంగా ముందుకెళ్తున్నామని, సెమీకండక్టర్ల పరిశ్రమల ఏర్పాటుకు ఇక్కడ మంచి అవకాశాలు ఉన్నాయని ఉపముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. జపాన్ పర్యటనలో భాగంగా ఆయన గురువారం ప్రముఖ సెమీకండక్టర్ల సంస్థ రోహ్మ్‌ను సందర్శించారు.

## హైదరాబాద్‌లో మ్యారియట్ జీసీసీ

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు అందిస్తున్న మ్యారియట్ హోటల్స్..హైదరాబాద్‌లో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్(జీసీసీ)ని ఏర్పాటు చేయబోతున్నది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. దేశంలో మొదటిసారిగా ఇక్కడే ఏర్పాటు చేయడానికి మ్యారియట్ ముందుకొచ్చిందన్న ఆయన.. వచ్చే ఏడాది మార్చిలోగా కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. తొలి దశలో 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మ్యారియట్ ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కూడా టెక్ యాక్సిలరేటరి సెంటర్లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నదన్నారు.

### గ్రీన్ ఫార్మా సిటీలో కాలుష్యం ఉండదు...

ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫార్మా సిటీ పూర్తిగా పర్యావరణ హితంగా ఉంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. అసలు కాలుష్యమే వెలువడని (జీరో పొల్యూషన్) పరిశ్రమలు ఉంటాయని చెప్పారు. కొద్దిపాటి రసాయన కాలుష్య వ్యర్థాలు ఉత్పత్తి అయినా ఆయా కంపెనీలే సొంత ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో శుద్ధి చేసుకుంటాయని వెల్లడించారు. మరో పది రోజుల్లో ఎన్ని ఫార్మా కంపెనీలు వచ్చేది తెలుస్తుందని ఆయన వివరించారు.

## సిమెంట్ ఉత్పత్తిని ఆపండి!

### అంబుజా ప్లాంట్‌కు పీసీబీ ఆదేశాలు

దామరచర్ల, అక్టోబర్ 3: నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం పరిధిలో ఉన్న అంబుజా సిమెంట్ కర్మాగారంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) చర్యలు చేపట్టింది. పీసీబీ అధికారులు గురువారం పరిశ్రమను తనిఖీ చేసి సిమెంట్ ఉత్పత్తిని నిలుపుదల చేయాలని అదేశాలు జారీ చేసినట్టు సమాచారం. కాలుష్యం నియంత్రణలో అంబుజా సంస్థ సరైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు పరిశ్రమపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ప్లాంట్‌కు డస్ట్ క్లీనర్ లేక పొగ గొట్టాల ద్వారా కాలుష్యం అధికంగా వస్తుండటంతో పరిశ్రమపై పీసీబీ చర్యలు తీసుకున్నట్టు చెప్తున్నారు.

## కియా ఈవీ9.. ధర రూ.1.3 కోట్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3: దక్షిణ కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..దేశీయ మార్కెట్‌కు మరో ఈవీని పరిచయం చేసింది. ఈవీ 9 పేరుతో విడుదల చేసిన ఈ కారు ధర రూ.1.3 కోట్లుగా నిర్ణయించింది. ఇప్పటికే సంస్థ రూ.61 లక్షల విలువైన ఈవీ 6ని విక్రయిస్తున్న విషయం తెలిసిందే. విదేశాల నుంచి దిగుమతి చేసుకొని ఇక్కడ తయారు చేస్తున్నవి ఈ రెండు మాడళ్లు. దీంతోపాటు రూ.63.9 లక్షల ధర కలిగిన కార్నివాల్ లిమొసైన్ మాడల్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కియా ఇండియా ఎండీ, సీఈవో గ్వాంగూ లీ మాట్లాడుతూ...వచ్చే ఏడాది మాస్ సెగ్మెంట్‌లో తొలి ఈవీ కారును విడుదల చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 2030 నాటికి వార్షిక విక్రయాలు 4 లక్షల యూనిట్లు లక్ష్యంగా పెట్టుకున్న సంస్థ ఇందు కోసం మాస్ సెగ్మెంట్‌లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని చూస్తున్నట్లు తెలిపారు.



## జేఎల్, గ్రూప్4 ఫలితాలు ఇవ్వండి

- టీజీపీఎస్సీ, గాంధీభవన్ ముట్టడి
- దసరాలోపే భర్తీ చేయాలని అభ్యర్థుల డిమాండ్



హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): జూనియర్ లెక్చరర్ (జేఎల్), గ్రూప్ 4 పరీక్షల తుది ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు అభ్యర్థులు గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం గ్రూప్ 4 అభ్యర్థులు కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయమైన గాంధీభవన్‌ను కూడా ముట్టడించారు. ఆయా చోట్ల అభ్యర్థులు తుది ఫలితాల ప్రకటనలో జాప్యంపై తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. సత్వరమే ఫలితాలను ప్రకటించాలని, దసరా లోపే నియామకాలను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. టీజీపీఎస్సీ 2022లో జేఎల్ నోటిఫికేషన్‌ను విడుదల చేయగా, 2023లో పరీక్షలను నిర్వహించి, 2024లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేశారు. తుది ఫలితాలను విడుదల చేయాల్సి ఉన్నది. డీఎస్సీ అభ్యర్థులతోపాటు తమకు ఎల్బీ స్టేడియంలో నియామకపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పండుగ మురిపెం లేకపాయె..!

### సోషల్ వెల్ఫేర్ గురుకులంలో ట్రైనింగ్ రగడ..

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ) : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (టీజీఎస్‌డబ్ల్యూ ఆర్ఈఐఎస్)ఉన్నతాధికారులు పండుగ మురిపెం లేకుండా చేస్తున్నారని సొసైటీ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ సొసైటీలో లేనివిధంగా శిక్షణ పేరిట దసరా పండుగను దూరం చేస్తున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని శిక్షణను వాయిదా వేయించాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల్లోని డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీ, పీడీ, లైబ్రేరియన్ తదితర ఖాళీలన్నింటినీ ఇటీవల ట్రిబ్ భర్తీ చేసింది. రెండు నెలల క్రితమే రిక్రూట్ అయినవారికి పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చి సొసైటీలన్నీ ఉద్యోగులకు ఓరియంటేషన్ శిక్షణ పూర్తిచేశాయి. అయితే, ఎస్సీ గురుకుల సొసైటీ మాత్రం ఉద్యోగాల్లో చేరిన 2 నెలల తర్వాత, దసరా సెలవుల్లో శిక్షణ ఏర్పాటుచేసింది. నేటి నుంచి ఈ నెల 8 వరకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. సరూర్‌నగర్‌లోని ఉమెన్ లా అండ్ పీజీ కాలేజీలో శిక్షణ కొనసాగనున్నది. ఇదే సమయంలో డిగ్రీ కాలేజీ ఉద్యోగులకు సైతం శిక్షణ డ్యూటీలను అలాట్ చేసింది. పండుగ ముందు, సెలవురోజుల్లో శిక్షణ ఏర్పాటుపై ఉద్యోగులు, కొత్తగా రిక్రూటైన వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల్లో చేరిన 2 నెలల తర్వాత శిక్షణ పెట్టడమేంటని ప్రశ్నిస్తున్నారు.

## డీఎస్సీ జాబితాపై అభ్యంతరాలు

### పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌కు అభ్యర్థుల క్యూ

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ) : డీఎస్సీ 1:3 జాబితాపై పలు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తమకు అన్యాయం జరుగుతున్నదంటూ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయానికి క్యూ కట్టారు. పలు జిల్లాల నుంచి తరలివచ్చిన అభ్యర్థులు అధికారులను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఒక జిల్లాలో రెండు పోస్టులుంటే 1 : 3 జాబితాలో ఇద్దరు నాన్‌లోకల్ అభ్యర్థులకు చోటు కల్పించాలని, స్థానికులం తామేం కావాలని ఓ అభ్యర్థి వాపోయాడు. ఇక స్పోర్ట్స్ రిజర్వేషన్‌లో హైకోర్టు తీర్పు అమల్లో భాగంగా స్టేట్, జిల్లాస్థాయిలో పాల్గొన్నవారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపట్టలేదని మరో అభ్యర్థి పేర్కొన్నాడు. కాగా, డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ నేపథ్యంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఎడ్) రెండో సంవత్సరం ఫలితాలను అధికారులు విడుదల చేశారు. డీఎడ్ రెండో సంవత్సరం విద్యార్థులను సైతం డీఎస్సీ రాసుకునే అవకాశం కల్పించారు.

## గిరిజనులకు ప్రత్యేక వార్డులు: మంత్రి దామోదర

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తేతెలంగాణ) : ప్రభుత్వ దవాఖానల్లో గిరిజనులకు ప్రత్యేక వార్డులు ఏర్పాటుచేసి గిరిజన భాష మాట్లాడే సిబ్బందిని నియమించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఐటీడీఏలు, గిరిజన ప్రాంతాల్లోని ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న సేవలపై గురువారం హైదరాబాద్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్‌లో అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ పరిధిలో అవసరం మేరకు హెల్త్ సబ్‌సెంటర్లు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు ఏర్పాటు చేయాలని, ఇందుకు వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**T. No.CEE-P-SC-2X25-KCC-GNT-TEL-RT-09 తేది: 01.10.2024** PUB/0979

దిగువ తెలిపిన పనుల కొరకు చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున (ఆన్‌లైన్) ఇ-టెండర్ కోరుచున్నారు.

**క్ర.సం.01, టెండర్ నెం.** CEE-P-SC-2X25-KCC-GNT-TEL, **పని వివరణ:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో గుంటూరు డివిజన్‌లో కృష్ణకెనాల్ (KCC) - గుంటూరు (GNT)- తెనాలి (TEL) సెక్షన్‌లో ఫీడర్‌తో 2X25 KV AT ఫీడింగ్ సిస్టమ్‌కు ప్రస్తుతమున్న 1X25 KV సిస్టమ్ OHE అప్‌గ్రేడేషన్ కొరకు డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట మరియు ఎర్తింగ్ పనులు– మొత్తం 52 RKM/104 TKM. **సుమారు విలువ:** రూ.44,56,40,794.13, **బయానా ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చెల్లించాలి:** రూ.23,78,200/-, **టెండర్ ఫారం ధర:** లేదు, **పూర్తి చేయుకాలం:** 12 నెలలు (పన్నెండు నెలలు), **టెండర్ తెరచు ప్రదేశం:** సికింద్రాబాద్.

**ఇ టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్ ముగింపు: సమయం: 15.00 గం, తేది: 05.11.2024**
**ఇ టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్ తెరచు: సమయం: 15.30 గం, తేది: 05.11.2024**

తదుపరి టెండర్ నిబంధనలు/ వివరాలు మరియు టెండర్ల దాఖలుకు మా వెబ్‌సైట్ **www.ireps.gov.in** దర్శించండి
టెండర్ డాక్యుమెంట్‌కు ఏదేని మార్పు/ సవరణ/ అనుబంధం ఉన్నచో పై వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడును.

**చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ ప్రాజెక్ట్/ సికింద్రాబాద్**

**టెండర్ ప్రకటన** PUB/0980

దిగువ తెలిపిన పనుల కొరకు 28.10.2024న తేదీన 15.30 గం.వరకు దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్ కోరుచున్నారు.

**క్ర.సం.01,** టెండర్ నోటీస్ నెం. SCR-BZA-SNT-E04-OT24-25, తేది: 03.10.2024 **పని పేరు:** BZA డివిజన్: మచిలీపట్నం, నర్సాపూర్, భీమవరం టౌన్ మరియు గుడివాడ స్టేషన్ల వద్ద 12 మీటర్ల వెడల్పు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ప్రతిపాదిత నిర్మాణంకు సంబంధించి టెలికాం అరేంజిమెంట్స్. BZA డివిజన్‌లో ప్లాన్ హెడ్ 5300 క్రింద IRPSM ID: 11.06.53.23.1.55.033 ద్వారా. **మొత్తం:** రూ. 15,37,167.00, **బయానా:** రూ. 30800, **పూర్తి చేయు కాలం:** 06 నెలలు, CTB: లేదు.

**క్ర.సం.02,** టెండర్ నోటీస్ నెం.SCR-BZA-SNT-E05-OT24-25, తేది: 03.10.2024 **పని పేరు:** BZA డివిజన్: BZA డివిజన్‌లో ప్లాన్ హెడ్ 5300 క్రింద IRPSM ID: 11.06.53.23.1.55.016 ద్వారాఅనకాపల్లి, నిడదవోలు మరియు తాడెపల్లిగూడెం స్టేషన్లు మరియు IRPSM ID: 11.06.53.23.1.55.031 ద్వారా సామర్లకోట, అనపర్తి మరియు కాకినాడ స్టేషన్లు మరియు IRPSM ID: 11.06.53.23.1.55.019 ద్వారా తెనాలి మరియు సింగరాయకొండ స్టేషన్లు మరియు IRPSM ID: 11.06.53.23.1.55.032 ద్వారా ఒంగోలు స్టేషన్ మరియు IRPSM ID: 11.06.53.23.1.55.034 ద్వారా గుణదల, బాపట్ల మరియు చీరాల స్టేషన్ల వద్ద వద్ద 12 మీటర్ల వెడల్పు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ప్రతిపాదిత నిర్మాణంకు సంబంధించి టెలికాం అరేంజిమెంట్స్. **మొత్తం:** రూ. 4590655.64, **బయానా:** రూ. 91800, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, CTB: లేదు.

**ముగింపు తేది మరియు సమయం:** 28.10.2024న 15.30 గం.
కాగోరు టెండర్‌దారులు ఏదేని టెండర్‌కు మార్పులు/ సవరణను గమనించుటకు టెండర్ ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు.

**డివిజినల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ**

**టెండర్ నం.GR/E.29/1/204, తేది: 03.10.2024** PUB/0981

చెల్లుబాటగు ‘బి’ గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ లైసెన్స్ గల కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు కోరబడుచున్నవి.
భారత రాష్ట్రపతి తరపున చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ యొక్క ఎలక్ట్రికల్ బ్రాంచి, దక్షిణ మధ్య రైల్వే, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి–521241 వారు దిగువ తెలిపిన పనుల కొరకు 31.10.2024న 14.45 గం.వరకు సీల్డ్ టెండరు కోరుచున్నారు.

**టెండరు నం.** GR/E.29/1/204, తేది: 03.10.2024. **వివరణ:** 1) WWS-GTPL యొక్క కాలనీ వద్ద టైప్–II స్టాఫ్ క్వార్టర్స్ 40 యూనిట్స్ కొరకు కన్‌సీల్డ్ వైరింగ్ మరియు మాడ్యులర్ స్విచ్ బోర్డ్స్‌తో పాత రకం బ్యాటెన్ అల్యూమినియం వైరింగ్ మరమ్మతులు మరియు రిప్లేస్‌మెంట్. 2) ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్, కాంపొనెంట్ షాప్ SSE రూమ్స్, పెయింట్ షాప్ SSE రూమ్స్, NTXR రూమ్స్‌కు ఎలక్ట్రికల్ అరేంజిమెంట్స్ మరియు రీవైరింగ్ మరియు WWS-GTPL యొక్క బాడీ షాప్ 6వ మరియు 7వ బేలో ఆఫీస్‌లకు వైరింగ్ మరమ్మతులు. **పరిమాణం:** 01. **పూర్తి చేయు కాలం:** 6 నెలలు. **టెండరు విలువ:** రూ. 36,50,082.90 (ముప్పై ఆరు లక్షల యాభై వేల ఎనభై రెండు రూపాయల తొంభై పైసలు మాత్రమే). **డిపాజిట్ చేయాల్సిన బిడ్ సెక్యూరిటీ/బయానా:** 73,000/- (డెబ్బై మూడు వేల రూపాయలు మాత్రమే). **టెండరు డాక్యుమెంటు ధర:** ఉచితం. **ఆఫరు చెల్లుబాటు:** తెరచు తేదీ నుండి 60 రోజులు. **టెండరు రకం:** IRGCC-2022చే రూపొందించబడిన పనుల టెండరు. **టెండరింగ్ విధానం:** బహిరంగ టెండరు–సింగిల్ ప్యాకెట్. **ఇదే తరహా పని:** వర్తించదు. **బిడ్ ముగింపు తేదీ & సమయం:** 31–10–2024న 15.00 గం.వరకు. **బిడ్ తెరుచు తేది & సమయం:** 31–10–2024న 15–15 గం.కు. **టెండరు డాక్యుమెంట్ మరియు సవరణ:** టెండరు డాక్యుమెంటు మరియు మార్పులు/ సవరణ ఏవైనా వాటి కొరకు వెబ్‌సైట్ http://www.ireps.gov.inను దర్శించండి.

**చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, WWS, గుంటుపల్లి**

**ఇ–టెండర్ నోటీస్ నం. NED/E.29/TrD/ టెండర్/14, 15 & 16/2024-25 తేది: 01.10.2024** PUB/0982

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.

**క్ర.సం.01. టెండర్ నెం.:** N/E.29/TrD/ Tender/14/2024-25, పని వివరణ: నాందేడ్ డివిజన్‌లో పూర్ణ స్టేషన్ వద్ద జంక్షన్ టైప్ అరేంజిమెంట్ మరియు PAU-AK లైన్‌కు సంబంధించి ప్రతిపాదిత ఫేవరబుల్ క్రాస్ ఓవర్‌కు సంబంధించి ప్రస్తుతమున్న OHEకు మార్పులు చేర్పులు. **సుమారు విలువ:** రూ. 77,34,281/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,54,700/-, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు

**క్ర.సం. 02. టెండర్ నెం.:** N/E.29/TrD/Tender/15/2024-25, **పని వివరణ:** దినెగాం: హ్యాండ్లింగ్ గూడ్స్ లోడింగ్/ అన్‌లోడింగ్ ఫెసిలిటీస్ (ఫేజ్ 1) OHE అరేంజిమెంట్స్ కొరకు ప్రతిపాదిత గూడ్స్ లైన్స్ మరియు ప్లాట్‌ఫాం. **సుమారు విలువ:** రూ. 79,29,003/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,58,600/-, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు.

**క్ర.సం. 03. టెండర్ నెం.:** N/E.29/TrD/Tender/16/2024-25, పని వివరణ: NED డివిజన్‌లో TRD డిపోలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆగ్మెంటేషన్ (సిసిటివి కెమెరాలు ఏర్పాటు). **సుమారు విలువ:** రూ. 14,31,600/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 28,700/-, **పూర్తి చేయు కాలం:** 6 నెలలు.

**ముగింపు తేది:** 31.10.2024 న 16.00 గం.

A1252 **సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ టిఆర్/ నాందేడ్**

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**









